క్లుప్తంగా

పోలింగ్ కేంద్రం పరిశీలన


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఈఓఆర్‌డీ

హిందూపురం అర్బన్: మండలంలోని తూమకుంటలోని 158, 159 పోలింగ్ కేంద్రాలను సోమవారం ఈఓఆర్‌డీ నటరాజ్ పరిశీలించారు. ఓటరు నమోదు ప్రక్రియ, మాక్‌పోల్, ఎలక్షన్ సిబ్బందికి వసతుల ఏర్పాటుపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. పంచాయతీ కార్యదర్శి కెంచరాయప్ప, బూత్‌లెవెల్ ఆఫీసర్ రవితేజ, ఎర్రిస్వామి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ లీగల్‌సెల్ ప్రధాన కార్యదర్శికి సన్మానం


సీనియర్ న్యాయవాది రామచంద్రారెడ్డిని సన్మానిస్తున్న న్యాయవాదులు

హిందూపురం అర్బన్: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన సీనియర్ న్యాయవాది సి.రామచంద్రారెడ్డిని సోమవారం హిందూపురం బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ వన్నెరప్ప, న్యాయవాదులు ఇందాద్, నాగరాజురెడ్డి, వన్నూర్, కృష్ణమూర్తి, ప్రసాద్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఆంజనేయులు, సుదర్శన్, తిమ్మారెడ్డి, వేణుగోపాల్, రఫిబ్, అశ్వర్థరెడ్డి, రత్నమ్మ, కళావతి తదితరులు పాల్గొన్నారు.

'సింహగర్జన'ను విజయవంతం చేయండి


పోస్టర్లను విడుదల చేస్తున్న బంజారా సేవా సంఘం నాయకులు


పెనుకొండ: బంజారాల సింహ గర్జనను విజయవంతం చేయాలని బంజారా సేవా సంఘం నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో సోమవారం బంజారా సేవా సంఘం నాయకులు సింహ గర్జన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా బంజారా నాయకులు మాట్లాడుతూ ఈ నెల 25న కదిరిలో బంజారా సింహగర్జన చేపడుతున్నామన్నారు. బంజారాలు పెద్దఎత్తున తరలిరావాలన్నారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు అంజేనాయక్, రాష్ట్ర కార్యదర్శి చక్రేనాయక్, శ్యామ్‌నాయక్, గంగాధర్‌నాయక్, సాయిరాంనాయక్, బాలూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి


మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకటసుబ్బయ్య

అమరాపురం: మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారానికి వీఆర్వోలు కృషి చేయాలని తహసీల్దార్ వెంకట సుబ్బయ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామాల్లో రైతులు రెవెన్యూ సమస్యల పై సచివాలయాలకు వస్తుంటారని, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. అలాగే జగనన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో ఓటర్ల క్లెయిమ్‌లు తీసుకుని మార్పులు చేర్పులు సక్రమంగా చేయాలన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం


స్వాధీనం చేసుకున్న కర్ణాటక మద్యాన్ని చూపుతున్న సెబ్ పోలీసులు

చిలమత్తూరు: మండలంలోని 44వ నెంబరు జాతీయ రహదారి కొడికొండ చెక్‌పోస్ట్‌లో సెబ్ పోలీసుల సాధారణ తనిఖీల్లో బస్సులో మద్యం తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. పులివెందుల వైపునకు వెళ్తున్న ఏపీఎస్‌ఆర్టీసీ బస్సులో తలుపుల మండలానికి చెందిన ఓ వ్యక్తి వద్ద నుంచి 46 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ శ్రీరాములు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

సంక్షేమ సామ్రాట్ సీఎం జగనన్న

- 'వలంటీర్లకు వందనం'లో మంత్రి ఉషశ్రీచరణ్


వలంటీర్లకు పురస్కారాలు అందజేస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్


కార్యక్రమంలో పాల్గొన్న వలంటీర్లు

పెనుకొండ: 'సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ సామ్రాట్.. అణగారిన ప్రజల గుండె చప్పుడు' అని రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ శాఖామంత్రి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని మార్కెట్‌యార్డులో నియోజకవర్గస్థాయి వలంటీర్లకు వందనం కార్యక్రమం జరిగింది. పెనుకొండ, సోమందేపల్లి, రొద్దం, పరిగి, గోరంట్ల మండలాల నుంచి పెద్ద ఎత్తున వలంటీర్లు ప్రజా ప్రతినిధులు, నాయకులు తరలివచ్చారు.

జగనన్నతో గ్రామ స్వరాజ్యం

మంత్రి ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక మహాత్మాగాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం తీసుకొచ్చారన్నారు. ప్రజల వద్దకే పాలనను అందిస్తున్న మహనీయుడు వైఎస్ జగన్ అని కొనియాడారు. గతంలో ఒక పింఛన్ తీసుకోవాలంటే చుక్కలు చూసే పరిస్థితి వుండేదన్నారు. కానీ నేడు ఎక్కడున్నా ఠంచన్‌గా పింఛన్ అందుతోందన్నారు. రాష్ట్ర ప్రజలకు ఏదో ఒకటి చేయాలన్న తపన జగనన్న గుండెలనిండా ఉందన్నారు. పేద ప్రజలకు విద్య, వైద్యం, కూడు, గూడు తదితర అవసరాలను తీర్చాలన్న తపన అణువణువునా నిండి ఉందని చెప్పారు. అందుకే రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో అనేక మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అవకాశం ఇచ్చి ప్రతి ఒక్కరి ఎదుగుదలకు దోహదం చేశారని స్పష్టం చేశారు.

బాబు పాలనంతా అవినీతిమయమే...

వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని టీడీపీ అధినేత చంద్రబాబు నోటికి వచ్చిన వాగ్దానాలు ఇస్తూ ప్రజలను మళ్లీ మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మంత్రి ఉషశ్రీచరణ్ తెలిపారు. 600 హామీలు ఇచ్చి అన్ని వర్గాల వారిని మోసం చేసిన నీచ చరిత్రను జనమెవరూ ఇంకా మరచిపోలేదన్నారు. బాబు ముఖ్యమంత్రి అయితే ప్రస్తుతమున్న సంక్షేమ పథకాలకు పాతర వేస్తాడన్నారు. ప్రజలందరూ దీన్ని గుర్తించాలని కోరారు. గతంలో చంద్రబాబు పాలనంతా అవినీతి, అక్రమాలతోనే నిండిందన్నారు. మంచి చేస్తున్న జగనన్నకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్నారు. ప్రధానంగా వలంటీర్లు తమకు కేటాయించిన ఇళ్ల వద్దకు వెళ్లి జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసేలా చూడాలన్నారు. వలంటీర్లంటే జగనన్నకు ప్రాణమని, ఆయన ఆశయానికి వారధుల్లా పనిచేయాలన్నారు. వచ్చే ఎన్నికల రణరంగంలో నిలవనున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థులంతా గెలుపు కోసం చూడటం లేదని, మెజార్టీ పైనే దృష్టి సారించారన్నారు.

చిరు జ్ఞాపికలను అందజేసిన మంత్రి

పెనుకొండ: పట్టణంలోని మంత్రి ఉషశ్రీచరణ్ కార్యాలయం వద్ద వలంటీర్లకు మంత్రి ఉషశ్రీచరణ్ చిరు జ్ఞాపికలను అందజేశారు. పట్టణంలో సోమవారం వలంటీర్లకు వందనం కార్యక్రమం జరిగిన అనంతరం వలంటీర్ల విశిష్ట సేవలకు గుర్తుగా వలంటీర్లందరికీ చిరు జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె వారితో కాసేపు ముచ్చటించారు.

చరిత్రలో నిలిచిపోయిన 'సిద్ధం సభ'

పెనుకొండ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ కనీసం 50 వేల ఓట్ల తేడాతో గెలవడం ఖాయమని మంత్రి ఉషశ్రీచరణ్ ధీమా వ్యక్తం చేశారు. ఇందు కోసం వలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలన్నారు. రాప్తాడులో జరిగిన సిద్ధం సభకు 10 లక్షల మందికిపైగా హాజరయ్యారని, దేశ చరిత్రలోనే ఇలాంటి సభ ఎక్కడా జరగలేదన్నారు. దేశ వ్యాప్తంగా రాప్తాడు సభ గురించి చర్చ జరుగుతోందన్నారు. అనంతరం సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలతో వలంటీర్లను సత్కరించారు. సమావేశంలో జెడ్పీటీసీలు గుట్టూరు శ్రీరాములు, పాలే జయరాం నాయక్, పద్మావతమ్మ, ఎంపీపీలు గీత, చంద్రశేఖర్, గంగమ్మ, వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు బోయ నరసింహ, నాగలూరు బాబు, నారాయణరెడ్డి, తిమ్మయ్య, సింగిల్‌విండో అధ్యక్షులు సూర్యప్రకాష్‌రెడ్డి, ముఖ్య నాయకులు రామ్మోహన్‌రెడ్డి, జయశంకరరెడ్డి, ఉప సర్పంచ్ వేణు, వెంకటరత్నం, కొల్లప్ప, కంబాలప్ప, నరసింహమూర్తి, గంగాదేవి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ సునీల్, మునిమడుగు శ్రీనివాసులు, కౌన్సిలర్ సుధాకరరెడ్డి, శ్యామ్‌నాయక్, శేషాద్రి, భాస్కర్‌నాయక్, గోపాలరెడ్డి, శ్రీరాములు, శెట్టిపల్లికృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలు కొట్టుకుపోవడం ఖాయం

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈర లక్కప్ప


విలేకరులతో మట్లాడుతున్న ఈర లక్కప్ప, మాజీ మంత్రి నర్సేగౌడ్

మడకశిర: రాప్తాడులో జరిగిన సిద్ధం సభ చరిత్రలో నిలిచి పోతుందని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈర లక్కప్ప తెలిపారు. ఆయన సోమవారం మాజీ మంత్రి నర్సేగౌడ్‌తో కలిసి విలేకర్ల సమావేశంలో మట్లాడారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో టీడీపీ, జనసేనకు పుట్టగతులుండవని స్పష్టం చేశారు. వైఎస్ జగన్ సునామీలో ప్రతి పక్షాలు కొట్టుకుపోవడం ఖాయమన్నారు. మరోసారి వైఎస్ జగన్ సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. సిద్ధం సభ అది స్పష్టమైందన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు కూడా కుప్పంలో ఓడిపోవడం ఖాయమన్నారు. రాప్తాడు సిద్ధం సభకు 10 లక్షల మందికిపైగా జనం వచ్చారని తెలిపారు. ఇంత పెద్ద సభ రాయలసీమ చరిత్రలో ఎప్పుడూ జరగలేదన్నారు. ఈ సభను విజయవంతం చేసిన నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మాజీ మంత్రి నర్సేగౌడ్ మాట్లాడుతూ చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఈసభ చూసి దిక్కుతోచని స్థితిలో పడ్డారని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర వైఎస్సార్‌సీపీ కార్యదర్శి రంగేగౌడ్, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు కెంకర ప్రకాశ్, సత్యనారాయణ, శ్రీరాములు, వెంకటస్వామి పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక


మంత్రి ఉషశ్రీచరణ్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

పరిగి: మండల కేంద్రంలో దాదాపు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న 16 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరారు. సోమవారం పెనుకొండలోని మంత్రి ఉషశ్రీ చరణ్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పరిగి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీలో కీలకంగా పని చేస్తున్న నాయకులు, కార్యకర్తలు ఆపార్టీని వీడారు. అదే సమయంలో పెనుకొండకు వెళ్లి మంత్రి కార్యాలయంలో ఉషశ్రీ చరణ్ సమక్షంలో పార్టీలో చేరగా... ప్రతి ఒక్కరికీ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో గడిచిన నాలుగున్నరేళ్లుగా జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసితో పార్టీలో చేరినట్లు ప్రకటించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.

మంత్రికి ఉషశ్రీచరణ్‌కు సన్మానం

పెనుకొండ: మంత్రి ఉషశ్రీచరణ్‌ను మార్కెట్‌యార్డ్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. సోమవారం పట్టణంలోని మార్కెట్‌యార్డ్ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్‌యార్డ్‌లోని సమస్యలను ఛైర్మన్ కలిపి శ్రీనివాసులు, ఇతర సిబ్బందిని అడిగి తెలుసుకుని తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతానని హామీ ఇచ్చారు.

చంద్రబాబు, పవన్‌కు నిద్ర పట్టదు

- ఎమ్మెల్యే తిప్పేస్వామి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిర: రాప్తాడులో జరిగిన సిద్ధం సభను చూసి చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌కు నిద్ర కూడా పట్టదని ఎమ్మెల్యే తిప్పేస్వామి తెలిపారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేనకు అభ్యర్థులు కూడా దొరకరన్నారు. రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో నిర్వహించిన సిద్ధం సభలు విజయవంతం కావడంతో టీడీపీ, జనసేన తరఫున పోటీ చేయడానికి నాయకులు జంకుతున్నారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. మరోసారి వైఎస్ జగన్ సీఎం కావడం తథ్యమన్నారు. రాప్తాడు సిద్ధం సభను విజయవంతం చేసిన నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, మండల కన్వీనర్ రామిరెడ్డి, అమరాపురం జెడ్పీటీసీ నరసింహమూర్తి, కోఆప్షన్ సభ్యుడు ఎస్‌ఎస్‌కృష్ణమూర్తి, స్థానిక నాయకులు జయరాజ్, అక్రమ్, అన్సర్, మంజునాథ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పంటల నమోదును త్వరగా పూర్తి చేయాలి


సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు అవుటాల రమణారెడ్డి

రొద్దం: రబీలో సాగు చేసిన పంటల నమోదును త్వరిగతిన పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు ఆవుటాల రమణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతు భరోసా కేంద్రం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రబీ పంటల నమోదు, ఈ–కేవైసీ, పూర్తి చేయాలన్నారు. ఆర్బీకేల్లో ఎరువుల వినియోగం, డ్రిప్ అందించడం , మద్దతు ధర, పంటల కొనుగోలు వాంటి పలు అంశాలపై ఆర్బీకే సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శంకర్‌నాయక్, ఏఈఓలు అంజాద్, హంసవేణి, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సరస్వతీ పూజ


సరస్వతీ పూజలో పాల్గొన్న విద్యార్థినులు

అమరాపురం: మండల పరిధిలోని గొడనకుంట ఉన్నత పాఠశాల ఆవరణలో సరస్వతీ పూజ కార్యక్రమాన్ని సోమవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పాఠశాల కమిటీ అధ్యక్షుడు అనిల్‌కుమార్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హిందూపురం టౌన్: పట్టుదలతో శ్రమిస్తే తప్పకుండా లక్ష్యం చేరుకోవచ్చని పాంచజన్య పాఠశాల అధ్యక్షుడు పాంచజన్య శ్రీనివాసులు అన్నారు. సోమవారం స్థానిక పాంచజన్య పాఠశాలలో సరస్వతీ దేవీ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. సెక్రెటరీ నందకుమార్, హెచ్‌ఎం గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం


రొళ్లలో వలంటీర్లను సన్మానిస్తున్న దృశ్యం


వలంటీర్లకు సత్కరిస్తున్న సర్పంచ్ లక్ష్మమ్మ

రొళ్ల: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను నూటికి నూరు శాతం ప్రతి గడప వద్దకూ తీసుకెళ్లి లబ్ధి చేకూరుస్తున్న వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ నళిని, జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు, కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ నేత్రావతి పేర్కొన్నారు. సోమవారం స్థానిక లక్ష్మీనరసింహస్వామి కమ్యూనిటి భవనం ఆవరణలో వలంటీర్ల వందనం (సన్మానం) కార్యక్రమానికి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గత నాలుగున్నరేళ్లుగా ప్రతి ఇంటికి చేర్చిన ఘనత వలంటీర్లకే దక్కిందన్నారు. వలంటీర్ అందిస్తున్న సేవలను గుర్తించి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర ద్వారా సత్కరిస్తున్నారు. ఇందులో భాగంగా మండలానికి చెందిన తిప్పేస్వామి, జయలక్ష్మీ, సురేష్, నాగవేణి, చైత్రలకు సేవా రత్న కింద ఒక్కొక్కరికి రూ.30 వేలు చొప్పున నగదుతో పాటు అవార్డు, మెమోంటో ఇచ్చి సన్మానించారు. మిగిలిన వలంటీర్లకు సేవా మిత్ర ద్వారా రూ.15 వేలు చొప్పున నేరుగా వారి ఖాతాల్లోకి త్వరలోనే జమ చేయనున్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఘనత వలంటీర్లకే దక్కిందన్నారు. తిరిగి యథావిగా పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావాలన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ప్రసాద్, కార్యదర్శులు శ్రీనాథ్, శ్రీకాంత్‌నాయక్, ఎంపీటీసీ లింగరాజు, వైస్ సర్పంచ్ రవికుమార్, నాయకుడు బసవరాజు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

అగళి: సంక్షేమ పథకాల అమలులో వలంటీర్ల పాత్ర కీలకమని సర్పంచ్ లక్ష్మమ్మ పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్తమ సేవలు అందించిన వలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలు అందించారు. ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్, సీనియర్ సహాయకులు రెహమాన్, ఈఓఆర్డీ పద్మ, గ్రామ కార్యదర్శులు, వేణు, అశోక, పాణ్డిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక తరలిస్తున్న వారిపై కేసు నమోదు

అగళి: మండల పరిధిలోని మధుడి గ్రామ పొలిమేరలోని వంక నుంచి సోమవారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న కదిరేపల్లి నవీన్, ఉమేష్ లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామని ఏఎస్‌ఐ శ్రీరాములు తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం


ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ తిప్పేస్వామి

గుడిబండ: మండల పరిధిలోని మోరబాగల్ గ్రామంలో నూతన ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం సర్పంచ్ తిప్పేస్వామి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాజన్న, డాక్టర్లు సౌందర్య, భారతి, వేణుగోపాల్ వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

22న పశువుల సంత వేలం

గుడిబండ: మండల కేంద్రంలో నిర్వహించే వారపు పశువుల సంత, కూరగాయల సంత, దినసరి బస్టాండ్, పంచాయితీ పరిధిలోని ఐదు షాపింగ్ కాంప్లెక్స్‌లకు 22న వేలంపాట నిర్వహించనున్నట్లు సర్పంచ్ కరుణాకర్, ఈఓఆర్డీ నాగరాజు నాయక్ తెలిపారు. ఆసక్తి కలిగినవారు పశువుల సంతకు రూ.6 లక్షలు, కూరగాయల సంతకు రూ.లక్ష , దినసరి బస్టాండుకు రూ.60 వేలు, షాపింగ్ కాంప్లెక్స్‌కు రూ.10 వేలు ధరావత్తు చెల్లించి బహిరంగ వేలం పాటులో పాల్గొనాలన్నారు. పంచాయతీ షరతులకు లోబడి వేలం పాట నిర్వహిస్తామని పంచాయితీ కార్యదర్శి రమేష్ తెలిపారు.

సంక్షిప్త సమాచారం

నేడు ఆత్మీయ పలకరింపు

పెనుకొండ: పట్టణంలోని 5వ వార్డు బోయపేట నుంచి ఎస్సీ కాలనీ, అర్బన్ కాలనీల్లో మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి మంత్రి ఉషశ్రీచరణ్ ఆధ్వర్యంలో 'ఆత్మీయ పలకరింపు' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

భజన మందిరం ప్రారంభం

పావగడ: పట్టణంలోని తుమకూరు రోడ్డు వద్ద నూతనంగా నిర్మించిన సద్గురు భం భం అన్వరానంద బాబా భజన మందిరాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు. బాబా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అందించిన కానుకలతో భజన మందిరాన్ని నిర్మించినట్లు భజన మందిర సమితి అధ్యక్షుడు టీపీ రామాంజినప్ప తెలిపారు.

రుద్రపాద శివాలయంలో పూజలు

రొద్దం: మండల కేంద్రంలోని పెన్నానది ఒడ్డున వెలసిన పురాతన రుద్రపాద దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివపార్వతులను ప్రత్యేకంగా అలకంరించి పూజలు చేశారు.

సంఘాల బలోపేతానికి కృషి

అమరాపురం: మండలంలోని గ్రామాల్లో ఉన్న మహిళా సంఘాల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎఫ్‌పీఓ లక్ష్మీనరసప్ప తెలిపారు. సోమవారం స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో మహిళా గ్రామైక్య సంఘాల లీడర్లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు, సలహాలిచ్చారు.

స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు

రొళ్ల: మండల పరిధిలోని బీజీ హళ్లి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ఆవరణలో ప్రాథమిక పాఠశాలల్లో బోధిస్తున్న 50 శాతం మంది ఉపాధ్యాయులకు రెండో రోజుల పాటు శిక్షణలో భాగంగా సోమవారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ప్రారంభించినట్లు ఎంఈఓ శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం యంజారప్ప, సీఆర్పీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీకి నివాళి


ఛత్రపతి శివాజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

లేపాక్షి: మండల కేంద్రమైన లేపాక్షిలో సోమవారం శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ర్యాలీ నిర్వహించిన అనంతరం అన్నదానం చేశారు.

అమరాపురం: మరాఠ యోధుడు ఛత్రపతి శివాజీ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక హిందూ గణపతి దేవాలయ ఆవరణలో ఛత్రపతి శివాజీ చిత్రపటాన్ని ఉంచి ప్రత్యేకంగా పూజలు చేశారు. శివకుమార్‌గౌడ్, హనుమంతరాజు, బాలాజీలు, హిందూ మహా గణపతి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతి

సోమందేపల్లి: మండలంలోని కొనతట్టుపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకుడు పీరూ సాబ్ (75) సోమవారం మృతి చెందారు. ఆదివారం అనంతపురంలో జరిగిన సిద్ధం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి పీరూసాబ్ మృతదేహం వద్ద నివాళులర్పించారు.

పథకాలు సద్వినియోగం చేసుకోండి

పావగడ: ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వెంకటేష్ లబ్ధిదారులకు సూచించారు. స్థానిక మార్కెట్ యార్డులో సోమవారం కళ్యాణ యోజన కింద 19 మంది లబ్ధిదారులకు పంపు సెట్లను పంపిణీ చేశారు. జిల్లా ఆదిజాంబవ అభివృద్ధి మండలి ఎండీ జయరామ్, కాంగ్రెస్ రూరల్ అధ్యక్షుడు రామాంజినప్ప పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు


హిందూపురం: పల్స్ పోలియో అవగాహన కార్యక్రమానికి హాజరైన సిబ్బంది

పరిగి: నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలను వేయించాలని మెడికల్ ఆఫీసర్లు స్వరూపరెడ్డి, రూబీ తెలిపారు. సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో ఆవశ్యకత, వేసే విధానంపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ పోలియో అనే మహమ్మారి భారతదేశంలో పూర్తిగా నిర్మూలింపబడినప్పటికీ కొన్ని దేశాల్లో ఇప్పటికీ ఉందన్నారు. అయినప్పటికీ మన దేశంలో పోలియో వ్యాధిపై అప్రమత్తంగానే ఉండాలన్నదే లక్ష్యమన్నారు. దీని కోసం నిర్దేశిత సమయంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈక్రమంలో మార్చి 3న పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలోనూ 5 ఏళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలను వేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ నాగరాణి, సీహెచ్‌ఓ వన్నప్ప, అంగనవాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

చిలమత్తూరు: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం వైద్యాధికారి నికేష్ ఆధ్వర్యంలో ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలకు పల్స్ పోలియోపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డా.నికేష్ మాట్లాడుతూ మార్చి 3 న నిర్వహించే పల్స్ పోలియోను విజయవంతం చేయాలని సూచించారు. 3న పోలియో చుక్కలు వేయించుకోని వారిని గుర్తించి 4, 5 తేదీల్లో వారి ఇళ్లకే వెళ్లి పోలియో చుక్కలు వేయాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ జయచంద్రకుమార్, వైద్య సిబ్బంది మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పల్స్ పోలియోపై డాక్టర్ వాసు, డాక్టర్ శృతి ఆధ్వర్యంలో వైద్యా సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. మండలంలోని 14 సచివాలయాల పరిధిలో 0–5 సంవత్సరాల వయస్సు కలగిన 4,510 మంది పిల్లలకు వంద శాతం పల్స్ పోలియో చుక్కలు వేయాలని సూచించారు. దీనికి తీసుకోవాల్సిన చర్యలపై డాక్టర్లు వైద్యా సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు, ఎంపీఎచ్‌ఓలు, సీఎచ్‌ఓలు పాల్గొన్నారు.

అగళి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం పల్స్ పోలియో పై వైద్యాధికారి డాక్టర్ శివనంద ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ శివనంద మాట్లాడుతూ మార్చి 3వ తేదీ నుంచి బూత్ లెవెల్ పల్స్ పోలియో కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ గుర్రన్న, ఈఓఆర్డీ పద్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లీలావతి, ఆరోగ్య సిబ్బంది, ఆశవర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
హిందూపురం డివిజన్
9912220723, 9705346587
9010200238, 9912220726